www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 18 జూన్ 2023



పశువుల బీమాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రతి పాడి రైతు వైయస్ఆర్ పశువుల బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అంబటి భవాని అన్నారు. ఉండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పశువుల బీమా అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. అవగాహన సదస్సుకు జిల్లా పశు వైద్య శాఖ అధికారి కర్నీడి మూర్తి హాజరయ్యారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు మేర్నిడి వెంకటేశ్వరరావు, బీమాక్రోస్ పాలెం సర్పంచ్ పలివెల లోవరాజు, ఎంపిటిసి సభ్యురాలు దేవి, ఎడిఎ రామకృష్ణ, మండల పశువైద్యులు కృష్ణార్జున, పలువురు రైతులు గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న ఎంపిపి తదితరులు

కుంగుతున్న కాజ్‌వేలు

- కానరాని కార్యాచరణ ప్రయాణం ప్రమాదమే
- పెరుగుతున్న నిర్మాణ వ్యయం

ప్రజాశక్తి - మామిడికుదురు

మండలంలో పలు గ్రామాలలో మధ్యతరహా మురుగునీటి కాలువలపై లంక గ్రామాలలో పాటు రేవులపై బ్రిటీష్ హయాంలో నిర్మించిన కాజ్ వే లు కుంగుతున్నాయి. వరదలు, భారీ వర్షాల సమయంలో కాజ్ వే లు దాటాలంటే గుండెలు దడ దడ లాడుతుంటాయి. రహదారుల మధ్యలో దశాబ్దాల తరబడి దుర్భర స్థితిలో ఉన్న కాజ్ వే లు మరమ్మతులకు దూరంగా దూరం గా ప్రమాదాలకు నిలయంగా మారాయి. పాలకులు మారుతున్న వాటి ఆవశ్యకతపై దష్టి చారించడంలేదని ప్రజల వాపోతున్నారు.

తప్పని ఇబ్బందులు

పాశర్లపూడి లంక - లూటుకుర్రు మధ్య రహదారిలో జిల్లా కేంద్రమైన అమలాపురం వెళ్లేందుకు గోగన్నమఠం, మగటపల్లి , ఆదుర్రు, తర్వాత కొమరాడ ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. తొట్టిగా ఉన్నాయి కాజ్ వే ను పది సంవత్సరాల క్రితం తూరలు పేర్చి రోడ్డు వేశారు. ఎంఎల్ఎ వచ్చి చూశారు తప్ప శ్లాబ్ కల్వర్ట్ ఏర్పాటుపై దష్టి సారించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో వీటి ఆధునికీకరణకు డెల్టా ఆధునికరణ పనుల్లో భాగంగా రూ.కోటి 20 లక్షలు కేటాయించారు. గత నాలుగేళ్లలో చేపట్టాల్సిన ఆధునికీకరణ పనులు సహకారం కాకపోవడంతో వర్షాకాలం సమీపిస్తుండడంతో ఈ ఏడాది మోక్షానికి నోచుకోని పరిస్థితిలు నెలకొన్నాయి.

పాశర్లపూడిలంక శిథిల కాజ్‌వే ఆధునికీకరణ ఎప్పటికో?

పాసర్లపూడిలంక నుంచి పాసర్లపూడి మధ్య భారంగి రహదారిలో శిథిల కాజ్ వే ఆధునికీకరణకు నోచుకోకపోవడంలేదు. ఇక్కడ కూడా సిమెంటు తూరలు పాడవడంతో వాటిపై కొత్తగా తూరలు అమర్చి నా మురికి నీటి పారుదలకు ప్రతిబంధకాలు అలాగే ఉన్నాయి దీనికి రెండువైపులా ఉన్న రక్షణ కమ్మీలు పూర్తిగా దెబ్బ తినడంతో వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డెల్టా ఆధునికీకరణ లో భాగంగా కాజ్‌వే ఆధునికీకరణకు రూ.కోటి కటాయించి ఐదేళ్లు కావస్తున్న కార్యాచరణకు నోచుకోలేదు.



పాశర్లపూడి లంక - లూటుకుర్రు రహదారిలో కుంగిన కాజ్ వే



పాశర్లపూడి -అప్పనపల్లి రహదారిలో వారధి కోసం వేసిన ఐరన్ నిల్వలు

లంక గ్రామాలకు వెళ్లే రహదారిలో కాజ్ వేకు..

పాశర్లపూడి 216 వ జాతీయ రహదారి నుంచి అప్పలపల్లి బి. దొడ్డవరం, పెదపట్నంలంక ప్రధాన ఆర్ అండ్ బి రహదారి సుమారు రూ.12 కోట్ల వ్యయంతో సిమెంట్ కాంక్రీట్ రహదారిగా ఏడాది కితం ప్రారంభించారు. ఈ రహదారిలో పాటు రేవులో కరకట్ట నుంచి 400 మీటర్ల మేర దిగబడిపోయి ప్రమాదకరంగా ఉంది. వరదల సమయంలో ఈ ప్రాంతంలో లంక గ్రామాల వాసులు రాకపోకలు సాగిస్తున్న సమయంలో కాలు జారి ప్రమాదవశాత్తు మత్య వాత పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇక్కడ వంతెన నిర్మించాల్సిన ఆవశ్యకత గుర్తించి గత ఏడాది జూన్‌లో మూడు లారీల ఐరన్ మెటీరియల్ సిద్ధం చేశారు. ఈ లోగా వరదలు రావడంతో వంతెన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఐరన్ గ్రావెల్ గుట్టలతో కప్పివేశారు. హై టెన్షన్ విద్యుత్ లైన్ అవరోధంగా మారడంతో వంతెన నిర్మాణము నకు ఆటంకం ఏర్పడింది. వచ్చేది వరదల సీజన్ కావడంతో ఈ ఏడాదికి వంతెన నిర్మాణ పనులకు మోక్షం కలగదని మూడు లంక గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొట్టుకుపోయి మూడు లంక గ్రామాలకు రవాణా సదుపాయం స్తంభించి పోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కుంగిన కాజ్‌వేను పట్టించుకుని అధికారులు



పాశర్లపూడి లంక లోటుకుర్రు ప్రధాన రహదారి వాడ్రేవుపల్లి మీడియం పై డ్రెయిన్ కుంగిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధికారులు పట్టించుకోకపోవడంతో రెండు లారీల బ్లాక్ మెటల్ టోన్స్ రప్పించి తాత్కాలిక మరమ్మతులతో సొంతంగా నిర్మించుకున్నాం.

-బోనం సత్య నాగేశ్వరరావు, లూటుకుర్రు

విద్యతోనే అభివృద్ధి:మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం

విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అమలాపురం బాలిక ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లాస్థాయి జగనన్న ఆణి ముత్యాలు కార్యక్రమం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. డిఇఒ ఎం.కమల కుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ దివంగత రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం సూచించిన విధంగా కలలు కనండి కలలను సాకారం చేసుకోండి అన్న నానుడిలో విద్యార్థుల కలలను సాకారం చేసే బాధ్యత ప్రభుత్వాన్నిదేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఎల్‌కెజి నుంచి పిజి వరకు ప్రతి విద్యార్థికి చదువుకునే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు. గత నాలుగేళ్లలో ప్రభుత్వం విద్యా వ్యవస్థ మీద రూ.60 వేల కోట్లు సిఎం జగన్ ఖర్చు చేశారన్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సమావేశంలో ఎంఎల్‌సిలు కుడిపూడి సూర్యనారాయణరావు, బొమ్ము ఇజ్రాయేల్, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి, గెడ్డం సంపత్ రావు, గన్నవరపు శ్రీనివాస్, జి. శ్రీనివాస్, వరలక్ష్మి తదితరులు ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరించారు. డిఇఒ కమలకుమారి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యాభివద్ధిని వివరించారు. అనంతరం పదో తరగతిలో జిల్లా స్థాయిలో మెరిట్ విద్యార్థులుగా నిలిచిన 13 మందికి, ఇంటర్మీడియట్ లో మెరిట్ విద్యార్థులు ఏడుగురికి రూ.8.25 లక్షలు నగదు బహుమతులను, ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను, పాఠశాల హెచ్ఎంలను ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరుల చేతుల మీదుగా సత్కరించారు. కార్యక్రమంలో హితకారిణి సమాజం చైర్మన్ కాశి మునికుమారి, నత్య కళల కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్య శైలజ, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ బొజ్జ రమణశ్రీ, జిల్లా సైన్స్ అధికారి జివీవీఎస్ సుబ్రహ్మణ్యం, సెక్టోరియల్ అధికారులు బివివి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

26 నుంచి ఇంటింటా కుష్టు వ్యాధిపై సర్వే

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో కుష్టి వ్యాధి ఇంటింటా సర్వే ఈనెల 26వ తేదీ నుంచి జూలై 16 వరకు జరగనున్న నేపథ్యంలో వ్యాధి నిర్ధారణ అధికంగా ఉన్న ప్రాంతాల్లో సజావుగా చేపట్టాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా వైద్యాధికారులకు ఆదేశించారు. శనివారం లెప్రసీ కేస్ డిడక్షన్ క్యాంపెయిన్ సమావేశం జిల్లా కలెక్టర్, యల్ సిడిసి ఛైర్మన్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి లక్షణాలు కనిపించుటకు మూడు నుండి ఐదు సంవత్సరాలు పట్టవచ్చు అన్నారు. జిల్లాలో 46 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 15 కేంద్రాల్లో ఈ వ్యాధి లేదన్నారు. 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 37 కేసులు ఉన్నాయని వీటికి కావలసిన వైద్య సేవలు అందుబాటులో ఉంచామన్నారు. 21 రోజులు పాటు జరిగే కుష్టి వ్యాధి సర్వేలో ఎఎన్ఎంలు, ఆశ వర్కులు పాల్గొంటారన్నారు. ఉదయం 9 లోపు సాయంత్రం 6 తర్వాత వెళ్లి పరీక్షలు చేపట్టాలన్నారు. జిల్లాలో 5 లక్షల 86 వేల 58 గహాల్లో బందాలు సర్వే చేపడతాయని కలెక్టర్ హిమన్షు శుక్ల తెలిపారు. ఈ సమావేశంలో కన్వీనర్ అడిషనల్ డిఎంహెచ్ఒ భరత లక్ష్మి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి భీమేశ్వరరావు, అమలాపురం పురపాల సంఘం కమిషనర్ విఐపి నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని జ్యోతిలక్ష్మి దేవి, పీడీ ఐసిడిఎస్ జివి.సత్యవాణి, డిప్యూటీ పారామెడికల్ అధికారి కెవి.వరలక్ష్మి, డిఎం హెచ్ఒ నాగేశ్వరరావు దొర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుష్టి వ్యాధి ఇంటింటా సర్వే సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్, సభ్యులు విడుదల చేశారు.

జాబ్ మేళాలో 32 మంది ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వికాస ఆధ్వర్యంలో కలెక్టరేట్లో శనివారం జరిగిన జాబ్ మేళాలో 95 అభ్యర్థులు హాజరు కాగా 32 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ తెలిపారు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు ఎంపికైన వారికి ఆఫర్ లెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వారు మాట్లాడుతూ వికాస సేవలు అభినందనీయమని ఇంకా మరెన్నో ఇటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కష్టపడి పని చేయాలని ఇంకా అత్యున్నత స్థానానికి చేరుకోవాలి అని ఎంపికైన అభ్యర్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు మాట్లాడుతూడా నిరుద్యోగులు వికాస సేవలను వినియోగించుకోవాలని ఇంకా మరెన్నో ప్రముఖ కంపెనీలతో మాట్లాడి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ కంపెనీలు ప్రతినిదులు పాల్గొన్నారు.



జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులు



డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఇఒ

ప్రణాళిక బద్ధంగా యుటిఎఫ్ డైరీ

ప్రజాశక్తి-ఆలమూరు


యుటిఎఫ్ 12 ఏళ్లుగా ఉపాధ్యాయుల కోసం నిరంతరం పని చేస్తూ ప్రణాళిక బద్ధంగా డైరీని ప్రచురిస్తూ వితరణ చేస్తోందని ఎంఇఒ డి.మురళి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో యుటిఎఫ్ మండల శాఖ ప్రచురించిన ఉపాధ్యాయ డైరీని సంఘ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉపయోగకరమైన రోజు వారి పాఠ్యాంశాలను బోధించడానికి, పని తీరును పర్యవేక్షకులకు అర్థమవురీతిలో రాయుటకు వీలుగా డైరీలను ప్రచురించి ప్రతి ఉపాధ్యాయునికి అందించడంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ ఏడాది ఆకర్షణీయంగా విద్యా సంవత్సరానికి అవసరమగు అంశాలతో రూపొందించబడిందన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల శాఖ చేస్తున్న పని తీరును అభినందించారు. సంఘ సభ్యులు వైవివి.రమణ, అద్దరి శ్రీనివాసరావు, అడపా శ్రీనివాసరావు, పివివి జిఎస్ ఎన్.మూర్తి, డి.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సదరన్‌లో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సదరన్ క్యాంప్ ను శనివారం నిర్వహించారు. రాజమహేంద్రవరం నుంచి వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఎన్. అశోక్ కుమార్ సదరన్ క్యాంపుకు వచ్చిన 15 మంది రోగులను పరీక్షించారు.

కార్టూ'నిజం'



మహిళల ఆర్థిక స్వావలంబన కోసమే పథకాలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించేందుకు సిఎం జగన్ వారిని ప్రోత్సహిస్తూ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. ఉప్పలగుప్తంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన మహిళా మార్ట్ ను శనివారం మంత్రి విశ్వరూప్ ప్రారంభించి మొదటి కొనుగోలు చేశారు. మార్ట్ నిర్వహణను మహిళా సమాఖ్య సక్రమంగా నిర్వహించి లాభాలతో ఆర్థికంగా అభివద్ధి సాధించాలని మంత్రి విశ్వరూప్ కోరారు. రాష్ట్రంలో 33 మహిళా మార్ట్ లు చేయూత మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్నాయని, ఈ జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ గా ముమ్మిడివరం మొదటి మార్ట్ కాగా రెండవదిగా ఉప్పలగుప్తంలో మార్ట్ ఏర్పాటు చేశామని సెర్ప్ చేయూత ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ వి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. మార్ట్ లో నాణ్యమైన సరుకులతో పాటు తక్కువ ధరలో లభిస్తాయని డి ఆర్ డి ఎ,పిడి,వి.శివశంకర్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, జెడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, స్థానిక సర్పంచ్, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పలగుప్తంలో మహిళా ప్రారంభిస్తున్న దృశ్యం

డ్వాక్రా సంఘాలు సూపర్ మార్కెట్లు ప్రారంభించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

స్వయం సహాయక సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 0 వడ్డీ రుణాలతో జగనన్న సూపర్ బజార్లు ఏర్పాటు చేసుకోవాలని. దానిలో డ్వాక్రా ఉత్పత్తులను, నిత్యావసర సరుకులను తక్కువ ధరకు విక్రయించి లాభాలు పొందాలని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆయన శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వయం శక్తి సంఘాల సమావేశంలో పాల్గొన్న ప్రసంగించారు. మహిళా మార్ట్ ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని ఆర్థిక స్వలంబన సాధించా లని కోరారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు గోకవరపు గణాధిపతి జిల్లా పరిషత్ హై స్కూల్ 1972 -73 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు 50 ఏళ్ల తర్వాత ఆత్మీయ కలయిక శనివారం ఘనంగా నిర్వహించారు. మామిడికుదురు హైస్కూల్లో హెచ్ఎం సిహెచ్ నిరంజని అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. వారందరూ ఉద్యోగ ఉపాధి పేరిట వివిధ రాష్ట్రాల, దేశాలలో స్థిరపడిన వారు. పూర్వ విద్యార్థి మైలవరపు రవీంద్ర నాథ్, ఈలి అప్పారావు, జాలెం దొరబాబు ల ఆధ్వర్యంలో నాటి గురువులు ఏరుబండి లక్ష్మయ్య, శారద తదితరులను సన్మానించారు. అందరూ కుటుంబ సభ్యులతో సహపంక్తి భోజనాలు చేసి సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. కసిలంక సత్యనారాయణ, జగ్గారావు, పి.ఎస్.ఆర్.కె వర్మ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జగనన్న సురక్షపై శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు ఎంపీడీవో కార్యాలయంలో తహశ్శీల్దారు బి.మురళీ ముక్తేశ్వరావు ఆధ్వర్యంలో సచివాలయం ఉద్యోగులకు గ్రామ వాలంటీర్లకు జగనన్న సురక్ష పై శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి పి.విజయదాస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించి వైసిపి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈశిక్షణలో ప్రజలకు అందించే సేవలుపై అవగాహన కల్పించారు. గ్రామ వాలంటీర్లు ప్రజా ప్రతినిధులు గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పాలనాధికారి ఎంవి.సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు

19న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-కాట్రేనికోన

జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్(సిఐటియు అనుబంధం) మరియు ఐక్యవేదిక ప్రతినిధుల సమావేశం శనివారం కాట్రేనికోనలో నిర్వహించారు. ఈ నెల 19న కాకినాడ డిసిసిబి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, భవిష్యత్ లో జరగబోవు కార్యక్రమాలు అన్నీ విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి రామచంద్రరావు, నాయకులు దంతులూరి రామకష్ణం రాజు, అప్పారి సత్య ప్రేమేశ్వరరావు, కోటిపల్లి శ్రీ రామ వర ప్రసాద్, కోటిపల్లి సీతారామారావు, గుత్తుల శ్రీనివాస్, సూదా వెంకటేశ్వర రావు, గొల్లపల్లి శ్రీనివాస రావువిత్తనాల శంకర నారాయణ, పద్మజ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

వాహన ప్రమాదాలు జరగకుండా ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి డి.అశోక్ ప్రతాప్ రావు, మండపేట మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. మడికి జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని వారు పరిశీలించారు. తెల్లవారుజామున జరిగే ప్రమాదాల్లోనే భారీ ప్రాణనష్టం సంభవిస్తున్నాయని, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

అందుబాటులో వరి విత్తనాలు

ప్రజాశక్తి-ఆలమూరు

చెముడులంక ఆర్‌బికె-1లో వరి (ఎంటియు 7028) స్వర్ణ రకం మూడు మెట్రిక్ టన్నుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అన్నారు. ఇందులో భాగంగా స్థానిక రైతులకు విత్తనాలను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులు ఆర్‌బికెలో సంప్రదించుకుని విత్తనాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు దొండపాటి చంటి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డి.బేబీ, రైతులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్‌ను ఢీకొన్న ట్రాక్టర్

ప్రజాశక్తి-మండపేట

స్థానిక కలువపువ్వు సెంటర్ లో మోటార్ సైకిల్ ను ట్రాక్టర్ ఢీకొన్న సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. కెపి.రోడ్డు నుంచి వస్తున్న మోటర్ సైకిల్ ను ఎదురుగా ఇటుకల లోడుతో వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. అయితే ఈ ప్రమాదంలో మోటర్ సైకిల్ నుజ్జయింది. ఈ ఘటపలో ఎవరికీ గాయాలు కాలేదు. స్థానిక ఇందిరా గాంధీ బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లాల్సిన ట్రాక్టర్లు, భారీ వాహనాలు కెపి.రోడ్డు మీదుగా వెళుతుండడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని ప్రయాణికులు చెబుతున్నారు. అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ లక్ష్యానికి తూట్లు

- విధులకు హాజరుకాని వైద్యులు
- అనారోగ్యంతో రోగులు ఇబ్బందులు

ప్రజాశక్తి-మండపేట

గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానానికి వైద్యులు విధులకు హాజరు కాకుండా లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. 104 వాహనం ద్వారా నెలలో రెండు సార్లు ప్రతి గ్రామంలో వైద్య సేవలు అందించాల్సి ఉంది. గ్రామంలో ఉండే రోగులు ఉదయం 8 గంటల నుండే ఎదురు చూస్తుంటారు. ఇదిలా ఉండగా శనివారం మండలంలోని మారేడుబాక అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ లో ఉదయం 9 గంటలకు రావలసిన వైద్యులు రాకపోవడంతో క్షేత్ర స్థాయి సిబ్బందే వైద్య సేవలు అందించారు. వైద్యులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమయపాలన పాటించక పోవడంతో గంటలతరబడి నిరీక్షించాల్సి వస్తుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఉదయం 9 గంటలకే ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానం ప్రారంభం కావలసి ఉండగా వైద్యులు విధులకు హాజరు కాకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. వైద్యులు సొంత క్లినిక్ లకు సమయం కేటాయిస్తూ రోగులకు అందుబాటులో ఉండకపోవడంతో గణనీయంగా రోగుల సంఖ్య తగ్గుతుంది. వైద్యం అందించేందుకు వైద్యులు రావడం లేదని రోగులు చెబుతున్నప్పటికీ వైద్యులు వచ్చినట్లు డిఇఒ శ్రీకృష్ణ చెబుతుండడం ఆశ్చర్యంగా ఉందని పలువురు అంటున్నారు. అంతేకాకుండా రెండు, మూడు నెలల క్రితం తీసిన ఫొటోలను చూపిస్తూ డాక్టర్ వచ్చినట్లు చూపిస్తూ డాక్టర్ కు వత్తాసు పలుకుతూ రోగులను తీవ్ర ఇబ్బందులకు గురు చేయడంలో ప్రత్యక్ష పాత్ర పోషిస్తున్నాడు. ఇటువంటి వ్యక్తులపై ఉన్నతాధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై పలువురు కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై డిఎమ్ హెచ్ ఫ్యామిలీ ఫిజిషియన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సుమలతను వివరణ కోరగా డాక్టర్ కు ఫోన్ చేయగా ఎంఎల్‌సిని కలవడానికి వెళ్లారని చెప్పారని తెలిపారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.



మారేడుబాకలో వైద్యసేవలు అందిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది

రైతులకు డబ్బులు చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి - ఆలమూరు

రబీ పంటలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రైస్ మిల్లులకు నగదు చెల్లించిన రైతులకు డబ్బును తిరిగి ఇవ్వాలని టిడిపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పంట మునిగింది పరిహారం ఇవ్వండి అనే కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ శ్రేణులు మాట్లాడుతూఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న ధాన్యం కొనుగోలులో రైతులు వద్ద నుంచి వైసిపి ప్రభుత్వం దోపిడి చేసిందని ఆరోపించారు. అక్రమంగా రైతుల నుంచి రైస్ మిల్లుల వద్ద డబ్బు వసూలు చేశారని, దానిని తిరిగి ఇప్పించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇవ్వని పక్షాన టిడిపి అధికారంలోకి రాగానే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిపల్లి సతీష్, ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), సాలి సత్యనారాయణ, ఈదల రాంబాబు, కేతా రాంబాబు, ఈదల సత్తిబాబు, గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), కడియాల శ్రీను, లంకా శ్యామ్, అనసూయ గోవిందు, వైట్ల అబి చౌదరి, పలువురు రైతులు పాల్గొన్నారు.



పంట నష్టం డిమాండ్ చేస్తూ టిడిపి ర్యాలీ

ఆదోని కమిషనర్ కన్యాకుమారి అనారోగ్యంతో మృతి

ప్రజాశక్తి-మండపేట

గతంలో మండపేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన, ప్రస్తుతం ఆదోని మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న వివి.కన్యాకుమారి అనారోగ్యంతో మృతి చెందారు. అనారోగ్యం కారణంగా గత ఆరు నెలలుగా సెలవులో వున్న ఈమె శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. రెండు సార్లు మండపేట మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన ఆమెతో ఇక్కడ ప్రజలకు మంచి అనుబంధం వుంది. ఆమె మతి పట్ల ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, స్థానిక మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు విచారం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొత్తపేట

కారు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందినట్లు కొత్తపేట అదనపు ఎస్ఐ డి.శశాంక తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన నాటి శ్రీరాములు, తన భార్య లక్ష్మి ఇద్దరు కలిసి బైకుపై ముమ్మిడివరం తన బంధువుల ఇంటికి వెళ్లి శనివారం మధ్యాహ్నం తిరిగి తన ఇంటికి ఊబలంక వెళ్తుండగా రావులపాలెం నుండి కొత్తపేట వైపు గా వస్తున్న కారు అతి వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సహకారంతో 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీరాములు (50) మతి చెందాడు. ఈ ఘటనపై భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైకు చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గండేపల్లి

బొర్రంపాలెం గ్రామానికి చెందిన గురుమాణికుల వెంకటరమణ తన బైకును ఈ నెల 12న తాను పనిచేసే పొలం పక్కన పార్క్ చేసి పని ముగించుకుని వచ్చి చూసేసరికి కనిపించలేదు. ఆయన ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గాయపడిన వివాహిత మృతి

ప్రజాశక్తి-కాజులూరు

గాయపడి చికిత్స పొందుతూ కాజులూరు గ్రామానికి చెందిన చొల్లంగి లోవ కుమారి (35) మృతి చెందింది. గొల్లపాలెం పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం కాజులూరుకు చెందిన లోవ కుమారి కొద్ది రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతోంది. ఇటీవల ఆమెకు సర్జరీ జరిగింది. ఈ నెల 14న మంచం పైనుంచి కింద పడగా స్పృహ కోల్పోయింది. కుటుంబ సభ్యులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాటి నుండి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మతి చెందిందని తెలిపారు. ఆమెకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ కేసును గొల్లపాలెం ఎస్ఐ తులసీ రామ్ దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం మీనా మాధురి సూచించారు. యువజన సర్వీసుల శాఖ, సెట్రాజ్ ఆధ్వర్యాన పాఠశాలలో శనివారం వ్యక్తిత్వ వికాసం, విద్యా ఉద్యోగావకాశాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మీనా మాధురీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే కెరీర్ పైన దష్టి సాధించడానికి స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవడానికి, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు పొందడానికి కెరీర్ గైడెన్స్ ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్ ఎ.సత్య శిరీష ఆధ్వర్యాన యువతీయువకులకు వ్యక్తిత్వ వికాసం, విద్యా ఉద్యోగ అవకాశములపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెట్రాజ్ మేనేజర్ కెఎస్‌వి.కాశీవిశ్వేశ్వరరావు, యువజన సర్వీసుల శాఖ సూపరింటెండెంట్ వి.సూర్యనారాయణ, ఫీల్డ్ ఆఫీసర్ కె.గౌతమ్ పాల్గొన్నారు.


వాటర్ క్యాన్స్ పంపిణీ చేస్తున్న సభ్యులు

వీవర్స్‌కాలనీల్లో మినరల్ వాటర్ పంపిణీ

ప్రజాశక్తి-మామిడికుదురు

మొగలికుదురులో వీవర్స్ కాలనీలో 70 కుటుంబాలకు బద్దె జయప్రకాష్ చిట్టూరి వెంకటరమణ, ఇనుమర్తి మోహనరావు, 20 లీటర్ల వాటర్ టిన్నులు 70 అందించి మానవతా దక్పథం చాటుకున్నారు. వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో తాగునీటి కోసం అవస్థలు పడుతున్న విషయాన్ని అంకం నాగ పల్లేశ్వరరావు స్నేహితుల ద్వారా వారికి తెలియపరచడంతో వారు స్పందించారు. మరో మూడు రోజులపాటు ఇదే విధంగా వాటర్ టిన్నులు అందించనున్నారు. వారికి దేవాంగ సంఘం మరియు వీవర్స్ కాలనీ ఎస్‌సి, ఎస్‌టి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలు సహకార సంఘాలుగా ఏర్పడాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మహిళా డైరీ సహకార సంఘాలుగా ఏర్పడి మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. వాడపల్లిలో శనివారం సర్పంచ్ పోచిరాజు బాబూరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువలో భాగముగా పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండే గ్రామాల్లో మహిళా డైరీ సహకార సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు పాల ఉత్పత్తుల ద్వారా గిట్టుబాటు ధర రావటానికి మహిళా పాడి రైతుల నుండి వారిలో 12 మందిని ఎంపిక చేస్తామన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశములో ఎంపిటిసి సభ్యులు ఏపుగంటి వీరరాఘవులు, పశువైద్యాధికారి, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల మోత.. కోతల వాత..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి



విద్యుత్ బిల్లులు మోత మోగుతున్నాయి. ట్రూ అప్, సర్ ఛార్జీలు తదితర పేర్లతో విద్యుత్ సంస్థలు యదేచ్ఛగా వసూళ్లు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసిన విషయం విదితమే. దీంతో బిల్లులు ఆకాశాన్నంటుతున్నాయి. సాధారణంగా ప్రతి నెలా రూ.900 నుంచి రూ.1000 చెల్లించే గృహ వినియోగదారులు రూ.1500కు పైగా బిల్లులు వచ్చాయి. షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, పరిశ్రమల యజమానులు ప్రభుత్వం చుక్కలు చూపిస్తుందంటూ వాపోతున్నారు. మరో వైపు పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేకపోవటతో విద్యుత్ కోతలు అనివార్యంగా మారాయి. దీంతో పల్లెలతో మొదలైన విద్యుత్ కోతలు ప్రస్తుతం పట్టణాల్లోనూ ఎడా పెడా అమలవుతోంది. దీంతో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు ఆక్వా రంగానికి విద్యుత్ కోతలు శాపంగా మారాయి. చేపలు, రొయ్యలను బ్రతికించుకునేందుకు లక్షలు వెచ్చించి డీజిల్ మోటార్లతో ఏరియేటర్లతో ఆక్సిజన్ అందిస్తున్నామంటూ నిర్వాహకులు వాపోతున్నారు. ప్రజల, అవసరాలకు తగ్గట్లుగా సరఫరా అందించటంలో పాలకులకు చిత్తశుద్ధి కొరవడిందని, బిల్లుల వసూళ్ల పేరుతో వినియోగదారుల గోళ్లూడపీకుతున్నారనే అభిప్రాయం వ్యక్తవవుతోంది.

రహదారులు రక్త సిక్తం...

జాతీయ రహదారులు అంతర్జాతీయ స్థాయిలో ఆధునీకరణ తమ హయాంలోనూ జరుగుతోందంటూ ప్రకటనలు గుప్పిస్తున్న కేంద్ర ప్రభుత్వ డొల్లతనానికి రోడ్డు ప్రమాదాలు దర్పణం పడుతున్నాయి. జిల్లాలో అనేక రహదారులు రక్త సిక్తంగా మారుతున్నాయి. గత వారంలో ఆత్రేయపురం, పోలవరం, చాగల్లు ప్రాంతాలకు చెందిన ఒక కుటుంబం నల్లచర్ల హైవేపై రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం విదితమే. ఈ ఘటనలో రోడ్డుపై లారీ నిలిపిన డ్రైవరును నిందితునిగా చేరుస్తూ పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవటం పలు విమర్శలకు దారి తీస్తోంది. ఉమ్మడి జిల్లాలో సుమారు 50కి పైగా బ్లాక్ స్పాట్‌లు ఉన్నట్లు అధికార యంత్రాంగం చెపుతోంది. ఈ ప్రాంతాలపై ప్రమాదాలకు తీసుకున్న చర్యలు శూన్యమని జరుగుతున్న ప్రమాదాలు దర్పణం పడుతోంది. హైవే పెట్రోలింగ్ వ్యవస్థ అలంకార ప్రాయంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జాతీయ రహదారులకు సమీపంలో డ్రైవర్లకు విశ్రాంత గదులు, మరుగుదొడ్ల నిర్వహణ వంటివి పూర్తిగా నేతి బీర చందంలా మారాయి. ఫలితంగా భారీ వాహనాలు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసి డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవటం పరిపాటిగా మారింది. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు కళ్లు తెరిచి ప్రమాదాల నియంత్రణకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

ఉలిక్కి పడిన తిరుమల పాలెం

పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం నానాటికి కొరవడుతోంది.రాష్ట్ర వ్యాప్తంగా నేరాలు, ఘోరాలు ఇటీవల కాలంలో ఎక్కువైన విషయం విధితమే. మరో వైపు ఉమ్మడి జిల్లాల్లో జిల్లా కేంద్రాలు నేరగాళ్లకు అడ్డాగా మారిపోయాయనే విమర్శలు లేకపోలేదు. ఈ దుస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సిన పోలీసులు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజాగా గోకవరం మండలం తిరుమలపాలెంలో జరిగిన ఘటన ఓ ఉదాహరణగా చెప్పొచ్చు. అంబేద్కర్ విగ్రహం తొలగింపు నేపథ్యంలో అక్కడ జరిగిన అల్లర్లను నియంత్రించేందుకు పోలీసులు వ్యవహరించిన తీరు విమర్శలకు దారి తీసింది. మహిళలు, చిన్నారులను సైతం విచక్షణా రహితంగా దాడి చేశారని అక్కడి స్థానికులు చెబుతున్నారు. గత నాలుగు రోజులుగా బాధితులు ఆస్పత్రిలో వైద్య సేవలు తీసుకోవటం తీవ్రతను దర్పణం పడుతోంది. పోలీసు వ్యవస్థ ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు సూచిస్తున్నాయి.

జనసైనికులలో నూతనోత్సాహం కలేనా..?

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జిల్లా పర్యటన ఆ పార్టీ శ్రేణులో ఉత్సాహంతో పాటు నిరుత్సాహం కూడా నింపిందనే అభిప్రాయం ఆ పార్టీ శ్రేణులలో వ్యక్తమవుతోంది. నిర్బంధాలను దాటుకుని పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతోంది. ఈ యాత్రలో జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా కార్యకర్తలను ఆ పార్టీ తరలించింది. ఈ యాత్ర సందర్భంగా తమ అధినేతను కలిసి మాట్లాడవచ్చనే కార్యకర్తల ఆశలపై ముఖ్యనేతలు నీళ్ల చల్లినట్లు తెలుస్తోంది. కొంత మంది నియోజక వర్గ నేతలకు సైతం అధినేతను కలిసే అవకాశం లభించకపోటం విమర్శలకు దారి తీస్తోంది.

యానాం వార్తలు

గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - యానాం


వీరాస్వామిని కాపాడి తీసుకొస్తున్న మత్స్యకారులు

యానాం జిఎంసి బాలయోగి వారధి పై నుంచి శనివారం ఒక వ్యక్తి గౌతమి గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చెక్కల అరుణ్ కుమార్ అనే వ్యక్తి చూసి వారధి సమీపంలో బోట్లు రిపేర్ చేసుకుంటున్న మత్స్య కారులకు చెప్పగా నదిలోకి బోటు వేసుకుని వెళ్లి ఆ వ్యక్తిని కాపాడి ఒడ్డుకు చేర్చారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. కాజులూరు గ్రామానికి చెందిన వెలుగుబంట్ల వీరాస్వామిగా గుర్తించారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించారు. అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

26 నుంచి ధ్రువపత్రాల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పోలీస్ రిక్రూట్మెంట్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు పరిశీలిస్తామని పుదుచ్చేరి పోలీస్ శాఖ ఉన్నతాధికారి ఎస్.కుబేర శివకుమరన్ ప్రకటనలో పేర్కొన్నారు. పుదుచ్చేరి గోరిమేడు పోలీస్ శిక్షణ స్కూల్‌కు అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, పిఇటి అడ్మిట్ కార్డు, రాతపరీక్ష హాల్ టికెట్ తీసుకురావాలన్నారు.

సమీకృత వ్యవసాయ విధానంతో మేలు

ప్రజాశక్తి - తాళ్లరేవు


పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సమీకత వ్యవసాయ విధానంతో పలు పంటలు సాగు చేయడం మేలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్ తెలిపారు. మండలంలోని చొల్లంగిలో రైతు భరోసా కేంద్రం ద్వారా రైతు నూకరాజు చేపట్టిన సమీకత వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతూ ఈ విధానాన్ని అమలు చేస్తే వరితో పాటు ఇతర పంటల దిగుబడితో ఆర్థికంగా రైతులకు లాభం చేకూరుతుందన్నారు. ఈ విధానంలో మొత్తం విస్తీర్ణం ఎకరా 50 సెంట్లకు, 80 సెంట్లలో వరి సాగు (బ్లాక్ రైస్), 20 సెంట్లలో చేపల పెంపకం (కొర్రమీను రకం, గడ్డి చేప, శీలావతి, బాతుల పెంపకం), 10 సెంట్లలో కాలువపై నాటు కోళ్ల పెంపకం, 20 సెంట్లలో కూరగాయల సాగు, ఆకుకూరల సాగు చుట్టూ గట్లపై వివిధ రకాల కరివేపాకు, మునగ, తీపి మొక్కజొన్న, అరటి, బంతి మొదలగునవి, తీగ జాతి పొట్ల, ఆనప, బీర వంటి సాగు, తీగలపై సాగు చేసుకోవచ్చు. 20 సెంట్లు భూమిలో గొర్రెల పెంపకం గడ్డి జాతి పెంపకం చేపట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కడప సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.బాబూరావు, మండల వ్యవసాయ అధికారి ఎన్.ప్రశాంతి, పద్మజ, వ్యవసాయ అనుబంధ రంగాల సహాయకులు, ఉప సర్పంచ్ స్వర్ణ రాజు, నాయకులు లక్ష్మీనారాయణ, అభ్యుదయ రైతులు స్వర్ణ శ్రీను, శ్రీపాదం సత్యనారాయణ, గండి శ్రీను, స్వర్ణ చెల్లయ్య, బొబ్బర అప్పారావు పాల్గొన్నారు.

వాడపల్లిలో పోటెత్తిన యాత్రికలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి ఒకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. ఉదయాన్నే వేకువ జామున స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం యాత్రికులకు దర్శనాలు కల్పించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తలెత్తకుండా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్యనారాయణ రాజు సౌకర్యాలు ఏర్పాటు చేసినప్పటికీ యాత్రికులు పలు ఇబ్బందులు గురయ్యారు. వచ్చిన యాత్రికులకు అన్నదానం నిర్వహించారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఆర్‌టిసి పలు జిల్లాల నుంచి బస్సులు నడిపారు. సిఐ రజిని కుమార్, ఎస్ఐ సిహెచ్.సుధాకర్ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొత్తపేట మందపల్లి గ్రామంలో వేంచేసియున్న మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానం నందు శనివారం శని అమావాస్య సందర్భంగా భక్తులు చెప్తారు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నట్లు కార్యనిర్వహణ అధికారి సింగం రాధా తెలిపారు. తెల్లవారుజాము నుంచి యాత్రికలు 848 స్వామి వారికి తైలాభిషేకములు జరిపించుకున్నారని అన్నారు. తైలాభిషేకములు మరియు వివిధ ప్రత్యక్ష సేవల ద్వారా రూ.1,33,118 సమకూరిందని అన్నారు. స్వామి వారి అన్నప్రసాదానికి విరాళములు నిమిత్తం రూ.16,624 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పాలన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సిఎం జగన్ పాలన సాగిస్తున్నారని ఎంఎల్‌సి బొమ్మి ఇశ్రాయేల్ అన్నారు. పడమరఖండ్రికలో శనివారం ఓ ఫంక్షన్‌కు హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర భారత్ చరిత్రలో ఎస్‌సిలకు సముచిత స్థానం కల్పించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండపేట ఎఎంసి డైరెక్టర్ పలివెల సుధాకర్, తాతపూడి రాజేష్, పలివెల మధు తదితరులు, పాల్గొన్నారు.

జూలై 1 నుంచి గ్రహణంమొర్రి చికిత్సలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్



వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

చిన్నారులు, యువకులకు 'మిషన్ స్మైల్' పేరిట ఉచిత గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సలను జూలై 1నుండి 4వ తేదీ వరకు చేస్తున్నట్లు డిఎంఇ డాక్టర్ డివిఎస్ఎల్ నరసింహం, సూపరింటెంట్ డాక్టర్ హేమలత దేవి తెలిపారు. శనివారం కాకినాడ ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు విజయవాడ, విజయనగరం, విశాఖపట్నంలో మిషన్ల ద్వారా ఇంతవరకు ఆంధ్రప్రదేశ్లో 520 మించి రోగులతో మొత్తం రాష్ట్రంలో 1200కు మించి శస్త్ర చికిత్సలు చేశారని చెప్పారు. జూలై 1వ తేదీన సుమారు 70-80 మంది రోగులు ప్రాథమిక పరీక్షల నిమిత్తం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అనంతరం జూలై 2 నుండి 4 వరకు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు జరుగునన్నారు. నాలుగు రోజులలో నిర్వహించే సమగ్ర గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సల శిబిరం (మిషన్) ద్వారా ప్లాస్టిక్ సర్జరీ, అనస్థీషియాలజీ, పిడియాట్రిక్స్, డెంటిస్ట్, స్పీచ్ లాంగ్వేజ్, పేథాలజీ, నర్సింగ్ వంటి విభాగాల్లో దేశానికి చెందిన వైద్య నిపుణులతో సుమారు 50 మందికి మించి శస్త్ర చికిత్స అందిస్తామని తెలిపారు. ముత్తూట్ పప్పాచన్ ఫౌండేషన్ (ఎంపిఎఫ్) అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తోందన్నారు. రోగులకు ఉచిత రవాణా సదుపాయం, ఆహారం, నివాసం, వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు, మందులు అందించనున్నట్లు వెల్లడించారు. శస్త్ర చికిత్స అనంతరం రోగులకు ఉచిత శస్త్ర చికిత్సానంతర సదుపాయాలు కల్పిస్తారని, కాకినాడకు దగ్గరగా ఉన్న జిల్లాలలో సుమారు 35-40 మంది రోగులకు ఆసుపత్రి వర్గాలు గుర్తించామని నరసింహం, హేమలతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జోనల్ హెడ్ మణి కిరణ్, నేషనల్ ప్రోగ్రాం హెడ్ రెహమాన్, వైద్యులు రత్న భూషణ్, విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం జనుపల్లె గ్రామం నందు నూతనంగా రూ.40 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనమును శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

మున్సిపల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్


భోజనాన్ని రుచి చూస్తున్నఎంఇఒ

సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఇఒ వై.శివరామకష్ణయ్య శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో కలిసి భోజన పదార్థాలను రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హెచ్ఎంతోను, ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ సభ్యులతోను మాట్లాడుతూ విద్యార్థులు రుచికరంగా తినే విధంగా మధ్యాహ్నం భోజనం ఉండేలా చూడాలన్నారు. ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడు భోజనాన్ని రుచి చూసిన తరువాతే విద్యార్థులకు వడ్డించాలన్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి మెనూ వివరాలను అందరికీ కనిపించే విధంగా బయట ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ సభ్యులు ఏదైనా పని ఉండి సెలవు పెట్టాల్సి వస్తే ముందుగా సంబంధిత పాఠశాల హెచ్ఎంలకు సమాచారం అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వెంట పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

మార్కెట్ సమస్యలపై వినతి

ప్రజాశక్తి రామచంద్రపురం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పురపాలక సంఘం 12వ సచివాలయం పరిధిలోని 25వ వార్డులో గడప..గడపకూ కార్యక్రమంలో పలువురు మార్కెట్లో అసౌకర్యాల గురించి మంత్రి వేణుదష్టికి తీసుకువచ్చారు. 25వ వార్డులో ఉన్న మార్కెట్ ను సందర్శించి అక్కడ సమస్యలను స్థానిక వర్తకులు నుండి అడిగి తెలుసుకున్న మంత్రి మార్కెట్లో మౌలిక సదుపాయాల కల్పన చేయాలని షాపుల్లో చేపట్టవలసిన మరమ్మతు పనులు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ కె.శ్రీకాంత్ రెడ్డికు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పురపాలక సంఘం కమిషనర్ కే. శ్రీకాంత్ రెడ్డి , 25వ వార్డు కౌన్సిలర్ కోటిపల్లి లక్ష్మీ శివాజీ ఇతర కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామిని దర్శించుకున్న సివిల్ జడ్జి

ప్రజాశక్తి - మామిడికుదురు


ఆలయంలో పూజలు చేస్తున్న జడ్జి

అప్పనపల్లి బాల బాలాజీ స్వామిని రాజోలు జూనియర్ సివిల్ జడ్జి కె.హిమ బిందు కుటుంబ సభ్యులతో కలసి శనివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల సింగరాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి. మాధవి తెలిపారు. శనివారం స్వామి వారి దేవస్థానం నకు వివిధ టిక్కెట్లు విక్రయాల ద్వారా రూ.లక్ష 61వేల 197, మరియు నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.50వేల 600 మొత్తం రూ.2,11, 805 ఆదాయం వచ్చిందన్నారు. 3096 మంది యాత్రికులు స్వామివారి ని దర్శించుకోగా 2,471 మంది అన్నప్రసాదం స్వీకరించారని ఆలయ ఎసి తెలిపారు. ఆలయ చైర్మన్ చిత్తూరు రామకృష్ణ మరియు సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.